8. మీ గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులు చేసే సేవలను నీవు ఎలా అభినందిస్తావు ?
9. కింది చిత్రాలను చూసి నీ అనుభూతులను రాయుము.




https://amaravathiteacher.com

Chapter 8



# Transport

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

B7B1T7

## Learning Outcomes

**Pupils will be able to:**

- talk about their travel experiences.
- identify different transport systems used in different areas.
- explain the modes of transports in plain areas.
- locate airforce, shipyards on the map of Andhra Pradesh.



Ajith and Manu are friends. Manu lives in Kurnool. She used to write letters to Ajith whenever she goes on a trip. Ajith received a letter from Manu regarding her travel. He was very excited to read the letter written on train journey.

**Let us read the letter written by Manu regarding her trip.**

Hi Ajith! This is Manu. I want to share my exciting journey with you. We started from home and reached the railway station by an auto. The train arrived and I sat by the window and started looking outside. One thing I noticed was that people putting big packages of goods in the luggage vans. We travelled through different places and I got to meet a lot of people.



Is the same means of transportation useful for people and goods?

## What is transportation?

The movement of people and goods from one place to another by land, water or air is called transportation. Generally we use bicycle, bus, car, train, etc to travel from one place to another.

**Let us imagine how our transport system works around us.**

Life becomes miserable in the absence of transport system. Isn't it? Transportation keeps us comfortable. It is even more surprising to see how the transportation connects one another.


https://amaravathiteacher.com

పాఠం 8



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# రవాణా

E7S5Y2

## అభ్యసన ఫలితాలు

**విద్యార్థులకు సిద్ధించే సామర్థ్యాలు**

- వారి ప్రయాణ అనుభవాల గురించి మాట్లాడుతారు.
- వివిధ ప్రాంతాలలోని వివిధ రవాణా సౌకర్యాలను గుర్తిస్తారు.
- మైదాన ప్రాంతాలలోని వివిధ రవాణా పద్ధతులను వివరిస్తారు.
- ఆంధ్రప్రదేశ్ పటంలోని విమానాశ్రయాలను, ఓడరేవులను గుర్తిస్తారు.



అజిత్, మను స్నేహితులు. మను కర్నూల్‌లో నివసిస్తుంది. ఆమె ప్రయాణంకి ఎక్కడికి వెళ్ళినా అజిత్‌కు ఉత్తరాలు రాస్తుంటుంది. ప్రయాణానికి సంబంధించి మను నుండి ఒక లేఖ అజిత్‌కు వచ్చింది. రైలు ప్రయాణం పై వచ్చిన లేఖను చదవడానికి అతను చాలా ఉత్సాహంగా ఉన్నాడు.

**ఆమె పర్యటన గురించి మను రాసిన లేఖను చదువుదాం.**

హాయ్ అజిత్! నేను మను, నా ఉత్సాహవంతమైన ప్రయాణం నీతో పంచుకోవాలనుకుంటున్నాను. మా ఇంటి నుండి ఆటోలో రైల్వేస్టేషనుకు చేరుకున్నాం. రైలు వచ్చింది. నేను కిటికీ దగ్గర కూర్చుని బయటకు చేస్తున్నాను. లగేజి వ్యాన్లో ప్రజలు పెద్ద సామాన్ల ప్యాకేజీలు పెట్టడం గమనించాను. వివిధ రకాల ప్రదేశాలకు ప్రయాణం చేసి చాలా మంది ప్రజలను కలిసాం.



సరుకుల రవాణాకి, మనుషుల ప్రయాణానికి ఒకే రకమైన వాహనాలను వాడతారా?

### రవాణా అనగానేమి?

మనుషులు, వస్తువులు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి భూ, జల, వాయు మార్గాలలో జరిపే కదలికలను రవాణా అంటారు. సాధారణంగా మనం సైకిల్, బస్, కారు, ట్రైన్ మొదలైన వాటిని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణించడానికి ఉపయోగిస్తాం.

### మన రవాణా వ్యవస్థ మన చుట్టూ ఎలా పనిచేస్తుందో ఊహిద్దాం

రవాణా వ్యవస్థ లేకపోతే మన జీవితం దుర్భరమే. అవునా? కాదా? ప్రయాణసాధనాలు మనకు సౌఖ్యాన్నిస్తాయి. మనకు ఆశ్చర్యం కలిగించేదేంటంటే రవాణా వ్యవస్థ మనందరిని కలుపుతుంది.


https://amaravathiteacher.com



Is the transport system same in all places?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

The transport used in plain areas is different from hilly areas. The means of transport is based on the physical conditions of the place. Thus we see that the means of transport used in the hilly regions, forests, deserts, water or snow is entirely different. The means of transport is also different in urban and rural areas.

### 1. Transport in plain areas

Look at the following pictures.







• Where do these vehicles move?

The vehicles like cycle, bike, car, lorry, bus etc., move on the road.

### Look at the following vehicles





• Where do we find the above kinds of transport?

• Have you ever travelled by these vehicles?

In rural areas, where there is no proper road facilities, villagers use bullock carts, tractors, horse buggies or tangas to travel from their village to the nearest towns.

### 2. Transport in hilly areas

In hilly areas people travel on foot paths only. Animals like donkeys and horses are used to transport goods in these areas. We can see this type of transport at Araku in Alluri Sita Rama Raju district of Andhra Pradesh. Now-a-days the rope-way is also used as a way of transport in the hilly areas.





https://amaravathiteacher.com



అన్ని ప్రాంతాలలో రవాణా వ్యవస్థ ఒకేలా ఉంటుందా?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

మైదానప్రాంత రవాణాకి కొండప్రాంత రవాణాకి భేదమున్నది. రవాణా వ్యవస్థ అక్కడి భౌగోళిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అందుకే కొండప్రాంతాలు, అడవులు, ఎడారులు, నీటిలో, మంచులో ఉపయోగించే రవాణా పద్ధతులు వేరువేరుగా ఉంటాయి. రవాణావ్యవస్థ పట్టణాల్లో, పల్లెల్లో కూడా వేరువేరుగా ఉంటుంది.

## మైదానప్రాంత రవాణా

కింది బొమ్మలను పరిశీలించండి.










- ఈ వాహనాలు ఎక్కడికి వెళ్తాయి?

సైకిల్, బైక్, కారు, లారీ మొదలైనవి రోడ్లపై వెళ్తాయి.

## కింది వాహనాలను చూడండి







- ఇలాంటి రవాణా ఎక్కడ కనిపిస్తుంది.
- మీరెప్పుడైనా ఇలాంటి వాటిపై ప్రయాణించారా?

గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు సౌకర్యం సరిగాలేని చోట గ్రామస్థులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, గుర్రపుబళ్ళు లేక టాంగాలు (జట్కా) ఉపయోగించి సమీప ఊళ్లకు వెళతారు.

## కొండ ప్రాంత రవాణా

కొండప్రాంతాలలో ప్రజలు కాలిబాటలలో ప్రయాణిస్తారు. గాడిదలను, గుర్రాలను వస్తురవాణా కొరకు ఉపయోగిస్తారు. మన ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో ఇటువంటి రవాణా పద్ధతిని చూడవచ్చు. ఈ రోజుల్లో కొన్ని కొండప్రాంతాలలో రోప్‌వేలను కూడా రవాణా కొరకు వినియోగిస్తున్నారు.






https://amaravathiteacher.com

## 3. Transport in Forests



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-textbooks

There are no permanent roads in the forests too. The Tribal people who live in the Nallamalla forest use foot-path to travel from one place to another. They walk a long distance to reach the main road to travel in a bus. People carry particularly the old people or patients in dolies. The persons who are sick, as well as pregnant women find it difficult to reach hospitals in time.



## 4. Transport in deserts

Transport in desert area is limited. Therefore the primary means of transport is the camel. Camel can walk easily on the sand. It can also walk long distances without taking water. Hence the Camel is known as the ship of the desert.

**Do You Know**

The hump of the camel helps it to survive in the hot desert regions without drinking water for weeks.

## 5. Transport in snowy areas

The polar regions are covered with snow all through the year. In such regions sledges are the most common means of transport. In our country we find the Himalayas covered with snow. Here people travel on Yak or dolies and sledges.



## 6. Transport in rivers and canals

In Kashmir we see boats moving along the Dal lake. So the boat is the means of transport. In our state we find this kind of transport service on the rivers of Godavari and Krishna. There are many Lanka villages (Islands) in the middle of these rivers. People travel to nearby towns or villages by *putti* or boats.






https://amaravathiteacher.com

## అడవులలో రవాణా



అడవులలో కూడా శాశ్వత రోడ్డుమార్గాలు ఉండవు. నల్లమల వంటి అడవులలో నివసించే గిరిజనులు కాలిబాటలను ఉపయోగించి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రయాణిస్తారు. చాలాదూరం నడిచిన తరువాత వారు రోడ్డు మార్గాన్ని చేరి అక్కడి నుండి బస్సులలో ప్రయాణిస్తారు. అడవులలో వృద్ధులను, రోగులను, డోలీలలో మోసుకెళతారు. కొన్ని సందర్భాలలో రోగులు, గర్భిణీస్త్రీలు సమయానికి ఆసుపత్రులకు చేరుకోలేక ఇబ్బంది పడుతుంటారు.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



## ఎడారులలో రవాణా

ఎడారి ప్రాంతాలలో రవాణాసౌకర్యం చాలా పరిమితంగా ఉంటుంది. ఇక్కడ ప్రధానమైన రవాణా సౌకర్యం ఒంటె. ఇసుకలో ఎక్కువదూరం సునాయాసంగా నీరు కూడా తాగకుండా ప్రయాణించగలదు. అందుకే ఒంటెను 'ఎడారి ఓడ' అంటారు.

**మీకు తెలుసా !**

ఒంటె మూపురం వేడిగా ఉన్న ఎడారి ప్రాంతాలలో వారాలపాటు నీరు తాగకుండా జీవించడానికి సహాయపడుతుంది.

## మంచు ప్రాంతాలలో రవాణా



ధృవప్రాంతాలు ఎల్లప్పుడూ మంచుతో కప్పబడి ఉంటాయి. కావున కుక్కలు లాగే స్లెడ్జ్‌లు అక్కడ వినియోగించే రవాణా సాధనం. మన దేశంలో హిమాలయ పర్వతాలు మంచుతో కప్పబడి ఉంటాయి. ఇక్కడ ప్రజలు జడలబర్రె, డోలీలు, లేక స్లెడ్జ్‌లను ప్రయాణం కొరకు వాడతారు.

## నదులు, కాలువలో రవాణా

కాశ్మీర్‌లో దాల్ సరస్సుపై పడవ ప్రయాణం మనం చూడవచ్చు, అంటే పడవ కూడా రవాణా సాధనమే. మన రాష్ట్రంలో గోదావరి, కృష్ణా నదుల పై ఇటువంటి రవాణాను గమనించవచ్చు. ఈ నదుల మధ్య అనేక లంక గ్రామాలు (ఐలాండ్) ఉన్నాయి. ప్రజలు అక్కడకు దగ్గరగా ఉన్న పట్టణానికి గాని, గ్రామానికి గాని పుట్టీలు, పడవలు ద్వారా ప్రయాణిస్తారు.







https://amaravathiteacher.com

## Do You Know

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



### Our future transport

• Do you know how we will travel in future?

Scientists are devoloping high speed bullet trains, water cars, flying drones to make travel easier and faster.

Ajith, this travel helped me to learn that people of different areas develop their way of living based on the environment. The language, clothing, food, means of transport etc., depend on the climatic conditions and availability of sources. India is a beautiful country with diverse elements. Inspite of all the differences everyone helped us wherever we travelled with food and accomodation. My father told me that is called 'Unity in diversity' which means our country is diverse in many ways yet we are united.

## Activity

Some vehicles like Tonga cart, Bullock cart etc. are pulled by animals.

How do we take care of these animals ?

.............................................................................................................................................

.............................................................................................................................................

## Activity

Look at the map of Andhra Pradesh showing Airports and Shipyards.








https://amaravathiteacher.com



## మీకు తెలుసా !

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



### మన భవిష్యత్ రవాణా

• శాస్త్రవేత్తలు అత్యంతవేగంగా ప్రయాణించే బుల్లెట్ ట్రైన్‌లు, నీటిపైన వేగంగా ప్రయాణించే వాటర్ కార్లను, గాలిలో ఎగిరే డ్రోన్‌లను అభివృద్ధిచేసి ప్రయాణాన్ని మరింత వేగంగా, సులభతరంగా ఉండే వాహనాలను రూపొందిస్తున్నారు.

అజిత్ ఈ ప్రయాణంలో నేను చాలా నేర్చుకున్నాను. రకరకాల ప్రదేశాలలో నివసించే ప్రజలు పరిసరాలకు అనుగుణంగా తమ జీవన విధానాన్ని అభివృద్ధి చేసుకుంటారని తెలుసుకున్నాను. వస్త్రధారణ, ఆహారం, రవాణా సౌకర్యాలు మొదలైనవి పరిసరాలకు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మార్చుకున్నారు. భారతదేశం ఒక అందమైన ప్రదేశం. ప్రజలు భిన్న రకాలుగా విస్తరించి ఉన్నారు. బేధాలు మరిచి మేమెక్కడ ప్రయాణిస్తే అక్కడ అందరూ ఆహారం, వసతి సాయం చేశారు. దీనినే 'భిన్నత్వంలో ఏకత్వం' అంటారు అని మానాన్న గారు చెప్పారు. అనగా దేశం అనేక రకాలులో భిన్నత్వంగా ఉన్నా మనం ఏకత్వంగా ఉన్నాం.



**కృత్యం** జంతువులను ఉపయోగించి మనం టాంగా, ఎడ్లబండి వంటి వాటిలో ప్రయాణిస్తున్నాం.

మీరు అలాంటి జంతువుల పట్ల ఎటువంటి శ్రద్ధ వహిస్తున్నారు ?

..................................................................................................................................

..................................................................................................................................



**కృత్యం** ఆంధ్రప్రదేశ్ పటంలోని విమానాశ్రయాలను, ఓడరేవులను పరిశీలించండి.








https://amaravathiteacher.com

## Fill in the table given below

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

| Airports in A.P (place) | Shipyards in A.P (place) |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

### Key words

transport, bullock cart, tractor, tonga cart, rope way, dolies, trams, ship of the desert, sledge, water transport, Tribals, Islands, Goods

### What we have learnt

- The movement of people and goods from one place to another by land, water or air is called transportation.
- The means of transport used in different areas like hills, forests, deserts, water, snow etc varies.
- In rural areas there are no proper road facilities. The villagers use bullock carts, tractors, horse buggies or tangas to travel from their village to the nearest towns.
- In hilly areas people use rope way to move from one place to the other.
- The most common use of transport for carrying goods in the forests is bullock carts, elephants etc.
- Camel is the common means of transport in desert.
- Sledge carts are used  in snowy areas.
- Boats are the means of water transport.


https://amaravathiteacher.com

## కింది పట్టికను పూరించండి

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

| ఆంధ్రప్రదేశ్‌లోని విమానాశ్రయాలు ఉన్న ప్రదేశం | ఓడరేవులు ఉన్న ప్రదేశం |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

## కీలక పదాలు

**రవాణా, ఎడ్లబండి, ట్రాక్టర్, గుర్రపు టాంగా, రోప్ వే, డోలీలు, ట్రామ్‌లు, ఎడారి ఓడ, స్లెడ్జ్, జల రవాణా, గిరిజనులు, దీవులు, సరకులు.**

## మనం ఏమి నేర్చుకున్నాం ?

- నేల, నీరు, గాలి మార్గాల ద్వారా ప్రజలు, వస్తువులు ఒక ప్రదేశం నుండి వేరొక ప్రదేశానికి కదలడాన్ని రవాణా అంటారు.
- కొండలు, ఎడారులు, అడవులు, నీరు, మంచు మొదలగు వివిధ రకాల ప్రదేశాలలో రవాణా విధానాలు భిన్నంగా ఉంటాయి.
- ప్రజలు, వస్తువులు ఒక చోటి నుండి మరొక చోటికి భూ, జల లేక వాయు మార్గాల ద్వారా ప్రయాణించడాన్ని రవాణా అంటాం.
- రవాణా వ్యవస్థ ఆ ప్రాంతం భౌగోళిక పరిస్థితులు అనగా కొండలు, అడవులు, ఎడారులు, నీరు, మంచు వంటి వాటిపై ఆధారపడి ఉంటాయి.
- గ్రామీణ ప్రాంతాలలో సరైన రోడ్ల వసతి ఉండదు. గ్రామీణులు ఎడ్లబళ్లు, ట్రాక్టర్లు, గుర్రపు బళ్ళు లేక టాంగాలు ఉపయోగించి సమీప గ్రామాలకు లేక పట్టణాలకు చేరుకుంటారు.
- కొండ ప్రాంతాల ప్రజలు రోప్‌వేలను ఉపయోగించి ఏరియల్ కార్లలో ప్రయాణిస్తారు.
- అడవులలో ఎడ్లబళ్ళు, ఏనుగులు, గాడిదలు సర్వసాధారణంగా వినియోగించే సరకు రవాణా సాధనాలు.
- ఎడారిలో ఒంటె సాధారణంగా వినియోగించే రవాణా సాధనం.
- మంచు ప్రాంతాలలో కుక్కలు లాగే స్లెడ్జ్ బళ్ళను వినియోగిస్తారు.
- నీటిలో పడవలు రవాణా సాధనాలు.


https://amaravathiteacher.com



## Improve Your Learning

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

E6G8Z6

### I. Conceptual Understanding.

1. What are the vehicles used for transport in your village or town?
2. Have you ever travelled by bullock cart? When and where?
3. Why is the camel called the "Ship of the desert"?

### II. Questioning and Hypothesis.

4. What questions will you ask to your father about transport facilities to visit your uncles village.

### III. Experiments and Field Observations.

5.Visit a near by bus station of your locality and collect the information about the in the number of buses and timing of their bus departure.

### IV. Information Skills and Projects.

6. Collect the pictures of different modes of transport and prepare a scrapbook.

### V. Drawing and Model making.




7. Identify any two shipyards on the map of Andhra Pradesh.

### VI. Appreciation.

8. How do you feel when you travel in a car and in a bullock cart? Do you find any difference?


https://amaravathiteacher.com



## అభ్యసనం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

E9V8C8

### విషయావగాహన

1. మీ గ్రామంలో లేక పట్టణాల్లో వినియోగించే రవాణా వాహనాలేమిటి?
2. మీరెప్పుడైనా ఎడ్లబండిలో ప్రయాణించారా? ఎప్పుడు, ఎక్కడ?
3. ఒంటెను ఎడారి ఓడ అనడానికి కారణమేమిటి?

### ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం

4. మీ మామయ్య వాళ్ళ ఇంటికి వెళ్ళడానికి గల ప్రయాణ సౌకర్యాల గురించి తెలుసుకోవడానికి మీ నాన్నగారిని ఏయే ప్రశ్నలు వేస్తావు?

### ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు

5. మీకు దగ్గరలోని ఒక బస్స్టాండును సందర్శించి అక్కడ లభ్యమయ్యే సౌకర్యాల గురించి డిపోమేనేజర్ గారిని అడిగి, బస్సుల రాకపోకల సమాచారాన్ని సేకరించండి.

### సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టులు

6. వివిధ రవాణా సాధనాల బొమ్మలను సేకరించి స్క్రాప్ పుస్తకం తయారు చేయండి?

### బొమ్మలు గీయడం - నమూనాలు తయారుచేయడం




7. ఇవ్వబడిన ఆంధ్రప్రదేశ్ పటంలో ఏవైనా రెండు ఓడరేవులను గుర్తించండి.

### ప్రశంస

8. మీరు కారులో / ఎడ్లబండిలో ప్రయాణించేటప్పుడు ఎలా అనుభూతి చెందుతావు? ఏమైనా తేడా గమనించావా?


https://amaravathiteacher.com

Chapter 9



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# Communications

V5W6J1

## Learning Outcomes

**Pupils will be able to:**

- talk about different modern forms of communication.
- differentiate between the ways of communications used in the past and the present.
- understand the advantages of mass communication in the transfer of information at a global level.
- know about communication through post card, cell phone, Internet etc.,

We have learnt in the previous class about how different organisms communicate with each other. Now we will discuss modern systems of communication and their usages.

Communication is the process of expressing ideas and feelings, and the ways in which we send and receive information through messages or news. Communication is of two types.



### One-to-one communication, postal services

We use different ways to carry out one-to-one communication in our daily lives. We use postal services as a means of communication. Post cards and inland letters are some of the common mode of communication around the world.


https://amaravathiteacher.com

# పాఠం 9



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# సమాచార ప్రసారం

P1C1R7

## అభ్యసన ఫలితాలు

**విద్యార్థులకు సిద్ధించే సామర్థ్యాలు**

- వివిధ ఆధునిక భావప్రసార సాధనాలను గురించి చెప్తారు.
- సమాచార ప్రసారానికి సంబంధించి, నిన్న, నేడు ఉపయోగిస్తున్న పద్ధతుల మధ్య భేదాలు చెప్తారు.
- సమాచారం ప్రస్తుత కాలంలో ప్రపంచమంతటా బహుళ ప్రసార మాధ్యమరూపంలో చేరవేయబడటం వలన కలిగే ప్రయోజనాలను అవగాహన చేసుకుంటాడు.
- పోస్ట్‌కార్డ్, సెల్‌ఫోన్, ఇంటర్‌నెట్‌ల సాయంతో సమాచార ప్రసారాన్ని ఎలా చేయాలో నేర్చుకుంటారు.

వివిధ జీవులు ఒక దానితో ఒకటి ఎలా భావవ్యక్తీకరణ చేస్తాయో పూర్వ తరగతిలో నేర్చుకున్నారు. ఇప్పుడు మనం సమాచార ప్రసారంలోని ఆధునిక పద్ధతులను గురించి, ఆ పద్ధతుల వాడకాన్ని గురించి చర్చిద్దాం.

భావాలను, అనుభూతులను వ్యక్తం చేసే ప్రక్రియలనే భావ ప్రసారం అంటారు. ఇది వార్తలను, సందేశాలను పంపించడం లేదా తీసుకోవడం ద్వారా జరుగుతుంది. భావ ప్రసారం రెండు రకాలు.

వ్యక్తిగత భావప్రసారం కోసం మనం వివిధ పద్ధతులను ఉపయోగిస్తాము. పోస్టల్ సేవలను ప్రసార మాధ్యమంగా వాడతాం.



### వ్యక్తిగత భావప్రసారం, పోస్టల్ సేవలు

మనం నిత్య జీవితంలో వ్యక్తిగత భావప్రసారం రకరకాలుగా ఉంటుంది. ఒకరితో ఒకరు వ్యక్తిగత భావ ప్రసార సౌకర్యం కోసం పోస్టల్ విధానంను నెలకొల్పడం జరిగింది. భారతదేశంలో వేలసంఖ్యలో పోస్ట్ ఆఫీసులు ఉన్నాయి. పోస్టు కార్డులు, ఇన్లాండ్ ఉత్తరాలు, పోస్టల్ కవర్లు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్యూనికేషన్.


https://amaravathiteacher.com

We should write the address of the receiver on the letter. The address consists of the following information i.e., Name, Door number, Village, Mandal, District and Pincode.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



**Activity** Observe the following pictures.



Post card



Inland letter



Envelope

### Do this



Write the address of your uncle with pin code.





- We learnt there are three types of letters.
- Have you written a letter to anyone?

### The journey of a letter

Do you know how our letters reach the address?

Let us see



write a letter



post in the post box



post man collects the



sort out according to the address


https://amaravathiteacher.com

ఉత్తరంలో దానిని ఎవరికి చేర్చాలో వారి చిరునామాను వ్రాయవలసి ఉంటుంది. చిరునామాలో క్రింది అంశాలు ఉంటాయి. అవి, పేరు, ఇంటి క్రమసంఖ్య, గ్రామము, మండలము, జిల్లా మరియు పిన్‌కోడ్ నంబరు.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



**కృత్యం** కింది చిత్రాలను పరిశీలించండి.



పోస్టుకార్డు



ఇన్లాండు ఉత్తరం



ఎన్వలప్ కవరు

**ఇలా చేయండి**



మీ బంధువుల చిరునామా రాసి పిన్‌కోడ్ నెంబరు వేయండి.





- మూడు రకాల ఉత్తరాలు ఉన్నాయని మనం తెలుసుకున్నాం.
- మీరు ఎప్పుడైనా ఎవరికైనా ఉత్తరం రాశారా?

## ఉత్తరం యొక్క ప్రయాణం

ఉత్తరం వాటి చిరునామాకు ఎలా చేరుతుందో తెలుసా ?

పరిశీలిద్దాం



ఉత్తరం వ్రాయటం



పోస్టు బాక్సులో వేయటం

పోస్ట్‌మాన్ ఉత్తరాలను పోస్టుబాక్సు నుండి తీయటం



చిరునామాల ననుసరించి ఉత్తరములను వేరుపరచటం



https://amaravathiteacher.com



reaches the place in a vehicle



post man brings the letter to our home

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**Do You Know**

**What is PIN code?**

Every post office is given a number Nationwide. This is called PIN code (Postal index number). This PIN code must be written along with the address. This helps to identify the location easily.

Know the PIN code of your village.

## Activity

Let us make a toy phone

Material required: 2 Cool drink tins, string, iron nail, hammer.



**Method**

1. Take a piece of string and the empty cans.
2. Punch a small hole at the bottom of each can with a nail and put the string to fit through.
3. Pass the edges of the string through the holes of the two cans.
4. Tie a knot at the end of the string that is inside the can.
5. Place the open end of one can over your ear and ask your partner to speak at the open end of the other can.


https://amaravathiteacher.com




వాహనంలో వాటి గమ్య స్థానాలకు చేర్చటం



పోస్ట్‌మాన్ ద్వారా ఇంటికి ఉత్తరాల పంపిణి

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

### మీకు తెలుసా !

**పిన్‌కోడ్ అనగానేమి ?**

దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతి పోస్టాఫీసుకూ ఒక సంఖ్య ఇవ్వబడుతుంది. దీనిని పిన్ కోడ్ అంటారు (Postal index number) ఈ పిన్‌కోడ్‌ను అడ్రెస్‌తోపాటు వ్రాయాలి. పిన్‌కోడ్ సంఖ్య చిరునామాను కలిగి ఉన్న ప్రదేశమును సులభంగా గుర్తించడానికి వీలయ్యేలా చేస్తుంది.

మీ గ్రామ పోస్టాఫీస్ పిన్‌కోడ్ నంబర్‌ను తెలుసుకోండి.

## కృత్యం

**బొమ్మ ఫోన్‌ను తయారుచేద్దాం**

**కావలసిన వస్తువులు :** 2 కూల్‌డ్రింక్ టిన్నులు, దారం, ఇనుపమేకు, సుత్తి



**పద్ధతి**

1. ఒక దారం ముక్కను, ఖాళీ కూల్‌డ్రింక్ కాన్‌లను తీసుకోండి.
2. డబ్బాలకు అడుగు భాగంలో మేకు సహాయంతో రంధ్రం చేసి, దారమును ఆ రంధ్రం గుండా డబ్బాలోనికి పంపండి.
3. దారం మరొక చివరను రెండవ డబ్బాలోనికి అమర్చండి.
4. దారం రెండు చివర్లలో ముడులు వేసి, దారం ఆ డబ్బాల నుండి ఊడి రాకుండా చేయండి.
5. ఒక డబ్బా మూతి భాగాన్ని మీ చెవి వద్ద ఉంచుకోండి, రెండవ డబ్బా మూతిని నీ స్నేహితుని మూతి వద్ద ఉంచుకొని, మాట్లాడమనండి.


https://amaravathiteacher.com

Now-a-days we use mobile phones or e-mails to pass on the information quickly. The different devices we use to communicate are given below.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## Mobile phones



Through mobile phones we can communicate immediately. Video and audio conference calls are also available. There are a lot of apps which render services to us. Games, banking services, booking travel tickets can be done easily through mobile phones using the apps.

• What are the other services that can be availed in a cell phone?

______________________________________________

______________________________________________

**Do You Know**

**How to talk with others in a phone?**

• Greet with hello or good morning.
• Give your name.
• Say please, to hold on / call back later.
• Hold a hand kerchief, if you have to cough or sneeze.
• Say thank you /nice talking to you at the end of a call.
• Say sorry I cannot hear you well. (when the voice is un-clear)

## e-mail - a faster transfer of information

An e-mail is a message sent from one computer to another. E-mails can be used for sending letters, files, photos, videos, documents etc. To send E-mails, we need a computer or a laptop or a smart phone with internet connection.



## Mass Communication

• Are you reading the news paper regularly? What do you find in the news papers?
• Are you watching news on T.V? How is it useful to you?



Mass communication is the process of exchanging information through media to large segments of the population. News papers, T.V and Radio are used in mass communication.


https://amaravathiteacher.com

ప్రస్తుత రోజుల్లో మనం సత్వర సమాచార ప్రసారం కోసం మొబైల్‌ఫోన్లు, ఇ-మెయిల్స్ ఉపయోగిస్తున్నాం.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## మొబైల్ ఫోన్‌లు



మొబైల్ ఫోన్ల ద్వారా సంభాషణ చాలా వేగంగా జరుగుతుంది. కాన్ఫరెన్స్ కాల్స్‌లో ఆడియో మరియు వీడియో కాన్ఫరెన్స్ కాల్స్ ఉంటాయి. రకరకాలైన ఆప్‌లు, వేరువేరు సేవలను అందిస్తున్నారు. గేమ్‌లు, బ్యాంకింగ్ సర్వీసులు, ప్రయాణ టికెట్లు బుక్ చేయటం, అన్నీ మొబైల్ ఫోన్ల ద్వారా చాలా తేలికగా చేయవచ్చు.

- ఇంకా ఏయే సేవలను మొబైల్ ఫోన్లు మనకి అందిస్తున్నాయి ?

______________________________

______________________________

______________________________



### మీకు తెలుసా !

**ఫోన్ ద్వారా ఇతరులతో మాట్లాడటం ఎలా ?**

- మొదటగా అవతలివారిని హలో లేదా గుడ్‌మార్నింగ్‌తో పలకరించాలి.
- మీ పేరును వారికి తెలియచేయాలి.
- చెప్పండి, లైన్‌లో ఉండండి, తిరిగి కాల్‌చేస్తాను-పదాలను ఉపయోగించాలి.
- దగ్గు లేదా తుమ్ము వచ్చినట్లయితే, కర్చీఫ్‌తో ముక్కును కవర్ చేయాలి.
- కాల్ పూర్తయిన తరువాత ధన్యవాదాలు లేదా "నైస్ టాకింగ్ టు యు" అని చెప్పాలి.
- అవతలి వారి స్వరం సరిగా వినిపించనపుడు 'సారీ, నాకు సరిగా వినబడలేదు' అని అనాలి.

## ఇ - మెయిల్ వేగవంతమైన సమాచార ప్రసారం

ఒక కంప్యూటర్ నుండి మరొక కంప్యూటర్‌కు పంపే సంక్షిప్త సమాచారంను ఇ-మెయిల్ అంటారు. సూచనలు చేయటానికి, డాక్యుమెంట్లను, లెటర్లు, ఫైళ్ళు, ఫొటోలు, వీడియోలు పంపడానికి ఇ-మెయిల్‌ను ఉపయోగిస్తారు. అంతర్జాలంతో సంధానించబడిన స్మార్ట్ ఫోన్, లాప్‌టాప్, కంప్యూటర్‌ను ఇమెయిల్ కొరకు వినియోగిస్తారు.



## బహుళ సమాచార ప్రసారం

- వార్తాపత్రికను ప్రతిరోజూ చదువుతుంటారా ? వార్తా పత్రికలో ఏమేమి ఉంటాయి ?
- T.V. లో వార్తలను చూస్తుంటారా ? అవి మీకు ఎలా ఉపయోగపడుతాయి ?

బహుళ సమాచార ప్రసారం ఒకే సమయంలో పెద్ద సంఖ్యలో జనాభాకు సమాచారాన్ని అందించే మాధ్యమం. వార్తా పత్రికలు, టీవి (టెలివిజన్), రేడియో బహుళ ప్రసార సాధనాలుగా ఉపయోగపడుతాయి.




https://amaravathiteacher.com

## Let us know about them



**News paper :** It is a printed paper containing news, articles of opinion, features, and advertisements. One can get information of the entire world in the form of print.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



**Radio:** It is an audio communication device. We get news, opinions, debates etc in the radio. People get hour to hour information during cyclones and floods.



**Television (T.V):** It is an audio visual communication device. People can watch news, movies and many programmes.



Which of the above devices are available in your village?

## Advanced communication - social media

You may have seen the following symbols in your father's mobile. The symbols below indicate different social media apps. Social media is another technology of communication which helps us in creating and sharing of information, ideas etc., through internet communication and computer.



**Do You Know**

You have to take some precautions while using mass media. Continuous watching of mobile phones may damage our eye sight. In the same way continuous listening of music with ear phones may damage our hearing power.

## Activity

Read the given phrases and categorise them into advantages and disadvantages of modern means of communication.

● Lazy ● improves knowledge ● not spending time with parents ● useful for the studies ● improves communication skills ● less interaction with the people ● reduced reading books ● reduces proper communication ● wasting reading hours ● can gather information.

| Advantages | Disadvantages |
|---|---|
| | |
| | |
| | |
| | |


https://amaravathiteacher.com

### బహుళ సమాచార ప్రసార సాధనాలను గురించి తెలుసుకుందాం



**వార్తాపత్రిక :** వార్తలు, వివిధ వ్యాసాలు, ప్రకటనలు వంటి అనేక అంశాలు వార్తాపత్రికలలో ఉంటాయి. ప్రపంచ వార్తలను, సమాచారాన్ని ప్రతి [illegible]వచ్చు.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



**రేడియో :** వినికిడికి సంబంధించిన పరికరం. వార్తలు, అభిప్రాయాలు, ప్రసంగాలు రేడియో ద్వారా వినవచ్చు. తుఫానులు, వరదల సమయంలో వాటి గురించిన సమాచారాన్ని గంటగంటకు రేడియో ద్వారా తెలిసికోవచ్చు.



**టెలివిజన్ (T.V):** వినికిడి మరియు దృష్టికి సంబంధించిన సమాచార ప్రసార సాధనం ప్రపంచంలోని వార్తలను అప్పటికప్పుడే తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. టీవిలో వార్తలు, సినిమాలు ఇంక అనేక కార్యక్రమాలు చూడవచ్చు.



పైన చెప్పిన ప్రసార సాధనాలలో ఏవి మీ గ్రామంలో లభ్యమవుతాయి ?

### ఆధునిక సమాచార ప్రసారం /సామాజిక మాధ్యమం

మీ నాన్నగారి మొబైల్ ఫోన్‌లో అనేక గుర్తులను మీరు చూసే ఉంటారు. ఈ గుర్తులు ఆ మొబైల్ ఫోన్‌లోని సామాజిక యాప్‌లను లేదా సేవలను సూచిస్తాయి. ఈ ఆప్‌లలో కొన్ని మనకు కావలసిన సమాచారాన్ని అందిస్తాయి. వీటినే సామాజిక మాధ్యమాలు అంటారు. సామాజిక మాధ్యమాల ద్వారా మన అభిప్రాయాలను కూడా పంచుకోవచ్చు.



**మీకు తెలుసా !**

బహుళ ప్రసార మాధ్యమాలను ఉపయోగించటంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.
అదే పనిగా మొబైల్‌ఫోన్ చూడటం కంటిచూపును దెబ్బతీస్తుంది. అలాగే అదేపనిగా ఇయర్‌ఫోన్‌తో సంగీతాన్ని వినడం కూడా వినికిడిశక్తిని దెబ్బతీస్తుంది.

### కృత్యం

క్రింది వాక్యములను చదివి, వాటిని ఆధునిక సమాచారం ప్రసార సాధనాల వలన కలిగే ప్రయోజనాలు, నష్టాలుగా వర్గీకరించి రాయండి.

● బద్ధకం కలిగించటం ● జ్ఞానమును పెంచటం ● తల్లిదండ్రులతో సమయం గడపకపోవటం ● చదువుకు ఉపయోగం ● భావ వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంపొందించటం ● తోటి ప్రజలతో సంబంధాలు తగ్గిపోవటం ● పుస్తకాలు చదవకపోవటం ● జ్ఞాపక శక్తి తగ్గటం ● ఇతరులతో మాటలాడకపోవటం ● చదివే గంటలు తగ్గిపోవటం ● అత్యధిక సమాచారాన్ని గ్రహించగలగటం.

| ప్రయోజనాలు | నష్టాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |



https://amaravathiteacher.com

**Key words** communication, mass communication, postal services, post card, inland letter, mobile phone, SMS, e-mail, internet, newspaper, radio television, social media, smart phone

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

Z9E9V1

## What we have learnt

- Communication is the process of transfering ideas and feelings from one person to another.
- Communication is of two types **1. One- to- one communication**
  **2. Mass communication.**
- Mobile phone is a device which is used to communicate quickly with each other.
- e-mailing is one of the fastest means of transfer of information now-a-days.
- Mass communication is the process of exchanging information through mass media to a large segment of the population.
- Newspaper, Radio, Television are the main modes of mass communication.

## Improve Your Learning

### I. Conceptual Understanding

1. What is the means of communication? How many types of communication are there?
2. Mention the ways for a speedy communication.
3. What are the precautions you should take in the use of mass media?

### II. Questioning and Hypothesis

4. What questions would you ask the post master about the postal services?

### III. Experiments and Field Observations

5. Visit a nearby post office and observe its services in and write a brief note?

### IV. Information Skills and Projects

6. Collect information about the uses of cell phones and display it in your class room.

### V. Drawing and Model making

7. Make a cellphone model using clay or cardboard.

### VI. Appreciation

8. Write a letter to your friend requesting him to attend a function in your house.


https://amaravathiteacher.com

## కీలక పదాలు

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

భావ ప్రసారం, బహుళ ప్రసారం, పోస్టల్ సేవలు, పోస్టుకార్డు, ఇన్లాండ్ లెటర్, మొబైల్‌ఫోన్, SMS, ఇ- మెయిల్, అంతర్జాలం, వార్తాపత్రిక, రేడియో, టెలివిజన్, సామాజిక మాధ్యమం, స్మార్ట్‌ఫోన్.



## మనం ఏమి నేర్చుకున్నాం ?

H9T3N5

- ఇతరులతో తమ భావనలను, అనుభూతులను పంచుకోవటాన్ని భావ ప్రసారం అంటారు.
- భావ ప్రసారం రెండు రకాలు **1. వ్యక్తిగత భావప్రసారం 2. బహుళ సమాచార ప్రసారం.**
- ఒకరితో ఒకరు వేగంగా సంభాషించటం కోసం ఉపయోగించే పరికరమే మొబైల్ ఫోన్.
- ప్రస్తుతవు రోజుల్లో ఇ-మెయిలింగ్ ద్వారా వేగంగా సమాచారాన్ని చేరవేస్తున్నాం.
- బహుళ సమాచార ప్రసారం బహుళ ప్రసార మాధ్యమాల సాయంతో అధిక సంఖ్యలో జనాభాకు సమాచారాన్ని అందించే ప్రక్రియ.
- వార్తాపత్రిక, రేడియో, టెలివిజన్ బహుళ సమాచార ప్రసార మాధ్యమాలు.



## అభ్యసనం మెరుగుపరుచుకోండి

### విషయావగాహన

1. భావ ప్రసారం అనగానేమి ? భావ ప్రసారం ఎన్ని రకములు ?
2. వేగంగా భావ ప్రసారం సాగించటానికి ఏఏ మార్గాలున్నాయో తెలపండి.
3. బహుళ ప్రసార మాధ్యమం ఉపయోగించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏవి ?

### ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం

4. పోస్టల్ సేవలను గురించి పోస్టుమాస్టర్‌ను ఏమేమి ప్రశ్నలు అడుగుతారు ?

### ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు

5. దగ్గరలోని పోస్టాఫీసుకు వెళ్ళి పోస్టల్ సేవలను గురించి తెలుసుకొని క్లుప్తంగా రాయండి.

### సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టులు

6. సెల్‌ఫోన్ల ఉపయోగాలు గురించిన సమాచారాన్ని సేకరించి, తరగతి గదిలో ప్రదర్శించండి.

### బొమ్మలు గీయడం - నమూనాలు తయారుచేయడం

7. అట్టముక్క లేక మట్టితో సెల్‌ఫోన్ మోడల్‌ను తయారు చేయండి.

### ప్రశంస

8. మీ ఇంటికి ఏదైన ఒక వేడుకకు రమ్మని ఆహ్వానిస్తూ నీ స్నేహితునికి ఉత్తరం రాయండి.


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

Chapter 10



# Let Us Visit

D4Z3D9

## Learning Outcomes

**Pupils will be able to:**

- talk about local festivals and jataras.
- identify the historical places of Andhra Pradesh.
- give examples of famous historical and tourism places.
- locate the historical places of Andhra Pradesh in the map.
- appreciate the cultural heritage of Andhra Pradesh.

Mutyalu lives in Bandapalli. She went to Paderu on the occasion of Ugadi to her grandma's house along with her parents. She wore a new dress and ate Ugadi pachadi and sweets which were prepared by her grandmother. She spent the whole day happily with her friends, and relatives. She received blessings from her elders.



Next day she returned to her village. While leaving, her Grandmother invited her to visit again in the month of May, at the time of the Jatara.

What do you do during festival days? How do you feel?



We celebrate festivals in our house as well as in schools. Festivals are of different types. They are National festivals and religious festivals.


https://amaravathiteacher.com




For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# చూసి వద్దాం

T2R2P1

## అభ్యసన ఫలితాలు

**విద్యార్థులకు సిద్ధించే సామర్థ్యాలు :**

- స్థానికంగా జరిగే వేడుకలు, జాతరలను గురించి చెప్తారు.
- ఆంధ్రప్రదేశ్‌లోని చారిత్రక ప్రదేశాలను గుర్తిస్తారు.
- ప్రసిద్ధ చారిత్రక మరియు పర్యాటక ప్రదేశాలకు ఉదాహరణలు ఇస్తారు.
- ఆంధ్రప్రదేశ్ మాప్‌లో చారిత్రక ప్రదేశాలను గుర్తిస్తారు.
- ఆంధ్రప్రదేశ్ యొక్క సాంస్కృతిక వారసత్వ సంపదను అభినందిస్తారు.

ముత్యాలు బండపల్లిలో నివసిస్తుంది. ఉగాది పండుగకు, ఆమె పాడేరులోని తన అమ్మమ్మ ఇంటికి తన తల్లిదండ్రులతో పాటుగా వెళ్ళింది. కొత్త బట్టలు తొడుగుకొని అమ్మమ్మ తయారు చేసిన ఉగాది పచ్చడి, స్వీట్లు తిన్నది. ఆ రోజంతా తన స్నేహితులు, బంధువులతో సంతోషంగా గడిపింది. పెద్దల ఆశీర్వాదాలను తీసుకున్నది.



తర్వాతి రోజు ఆమె తన గ్రామానికి తిరిగి వచ్చింది. అమ్మమ్మను వదిలి వచ్చే సమయంలో అమ్మమ్మ తనను మే నెలలో జరగబోయే జాతరకు మరలా రావలసిందిగా కోరింది.



పండుగ రోజులలో నీవేమి చేస్తావు?
నీవెలా అనుభూతి చెందుతావు?



మన పాఠశాలలలోనూ, ఇంటిలోనూ పండుగలను జరుపుకుంటాం. పండుగలు వేరు వేరు రకాలు. జాతీయ పండుగలు, వ్యవసాయ సంబంధమైన పండుగలు, మత పరమైన పండుగలు అనేవి పండుగలలో రకాలు.


https://amaravathiteacher.com



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

Republic Day and Independence Day are National festivals. Eruvaka is a harvesting festival. Diwali, Christmas, Ramzan are the religious festivals.



Name some National festivals that you celebrate in your school.

- Name some festivals that are common in your locality.
- Name some religious festivals which are familiar to you.



Hindus celebrate Ramanavami in the month of March or April. It is the birthday of Sri Rama. People offer prayers to Rama and make a jaggery syrup called 'Panakam'.



Christians celebrate Christmas on the 25th of December every year. It is the birthday of Jesus Christ. It is believed that Santa Claus gives gifts and sweets to children.



Muslims celebrate Id - ul - Fitar. People assemble at a Mosque to pray. They give gifts and alms to the poor. They greet each other, saying Id Mubarak.



Gurunanak jayanthi is an important festival of the Sikhs. They go to the Gurudwara and pray. It is the birthday of Gurunanak who is popularly known as Guruparab.



Buddha's Jayanthi is an important festival of the Buddists. It is popularly known as 'Buddha purnima'.



Which is your favourite festival? Why?


https://amaravathiteacher.com



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం జాతీయ పండుగలు. ఏరువాక వ్యవసాయానికి సంబంధించిన పండుగ. దీపావళి, క్రిస్మస్, రంజాన్ మత పరమైన పండుగలు.



మీ పాఠశాలలో జరుపుకునే జాతీయ పండుగల పేర్లను చెప్పండి.

- మీ ప్రాంతంలో సాధారణంగా జరిపే పండుగల పేర్లను చెప్పండి.
- మీకు బాగా తెలిసిన మతపరమైన పండుగల పేర్లను చెప్పండి.

హిందువులు మార్చి లేదా ఏప్రిల్‌లో శ్రీరామనవమి పండుగను జరుపుకుంటారు. ఇది శ్రీరాముని పుట్టిన రోజు పండుగ. శ్రీరాముని పూజించి, బెల్లంతో తయారు చేసిన పానకం అనే ద్రవాన్ని తీసుకుంటారు.





క్రైస్తవులు క్రిస్మస్ పండుగను డిసెంబర్ 25 వ తేదీన ప్రతి సంవత్సరం జరుపుతారు. క్రిస్మస్ అనగా ఏసుక్రీస్తు పుట్టిన రోజు. ఆరోజు శాంతాక్లాజ్ పిల్లలకు ఇష్టమైన బహుమతులు, స్వీట్లు ఇస్తారని నమ్ముతారు.



ముస్లింల ప్రధాన పండుగ ఈద్ - ఉల్ - ఫితర్. మసీదులో ప్రజలంతా చేరి అల్లాను ప్రార్థిస్తారు. పేదవారికి బహుమతులను, కానుకలను అందజేస్తారు. “ఈద్ ముబారక్” అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియచేసుకుంటారు.



సిక్కుల ప్రధాన పండుగ గురునానక్ జయంతి. ఆ రోజు వారు గురుద్వారాకు వెళ్ళి, ప్రార్థనలు చేస్తారు. ఆరోజు గురునానక్ పుట్టిన రోజు. ఆరోజును “గురుపరబ్”గా పిలుచుకుంటారు.



బౌద్ధులు జరుపుకునే ముఖ్యమైన పండుగ బుద్ధుని జయంతి. ఈ పండుగ ‘బుద్ధపూర్ణిమ’ అని ప్రాముఖ్యం చెందింది.



నీకు ఇష్టమైన పండుగ ఏది? ఎందుకని?


https://amaravathiteacher.com



People celebrate festivals by serving the poor and the needy. It gives joy and happiness. **"Service to man is service to God."**

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

During summer vacation Mutyalu went to her grandmother's house again. They went to *'Modakondamma Jatara'* at Madugula village near Paderu. Mutyalu had many doubts about this Jatara. She asked her Mama.

Mutyalu : Mama! What is a *Jatara*?

Mama : *Jatara* means a seasonal local temple festival.

Mutyalu : What is the speciality of this *Jatara*?

Mama : People pray the goddess of *Modakondamma*. It is one of the biggest *Jatara* celebrated by the tribal people of North Andhra. It is a three day celebration and devotees visit the temple with family and friends. They cook food in the temple premises itself and offer the deity. People get together in the *Jataras* for prayers and recreation.



## Activity

Is there any *Jatara* celebration in your village / district? Discuss with your friends. Fill in the table.

| | |
|---|---|
| Name of the village | |
| Name of the *Jatara* | |
| Name of the Goddess | |
| Date of the *Jatara* | |
| How *jatara* is celebrated | |

## Our village our culture

Mutyalu asked her uncle why their village was named Bandapalli? He said, that there is a big rock (banda)near the village. People believed that the Deity or Goddess visited the rock during night. They believed that it was a sacred rock and the village is named after the rock (banda) Bandapalli. This rock was their heritage and the festival was a tradition. Mutyalu and her Mama made a trip to visit famous places in our state of Andhra Pradesh. Please come, let us visit along.


https://amaravathiteacher.com

పేదవారికి, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం పండుగలప్పుడు ప్రజలు విధిగా చేసే పని. ఇది వారికి ఆనందాన్ని కలగచేస్తుంది. "మానవ సేవయే మాధవ సేవ."

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



ఎండాకాలం సెలవులలో ముత్యాలు తన అమ్మమ్మ ఇంటికి మరలా వెళ్ళింది. పాడేరు వద్ద మోదుగల గ్రామంలో జరిగే మోదకొండమ్మ జాతరకు వారు వెళ్ళారు. ముత్యాలుకు జాతర గురించి అనేక సందేహాలు కలిగాయి. ఆమె తన మామయ్యను ఇలా అడిగింది.

**ముత్యాలు** : మామా! జాతర అంటే ఏమిటి?

**మామ** : జాతర అనగా సంవత్సరంలో ఒకసారి స్థానిక దేవాలయంలో జరిపే పండుగ.

**ముత్యాలు** : ఈ జాతర ప్రత్యేకత ఏమిటి?

**మామ** : ప్రజలు మోదుకొండమ్మ తల్లిని పూజిస్తారు. ఉత్తరాంధ్రలోని గిరిజనులు జరిపే జాతరలలో ఇది ప్రధానమైనది. మూడు రోజుల పాటు జరిపే ఈ జాతరకు భక్తులు, స్నేహితులు, బంధువులతో వస్తారు. గుడి ప్రాంగణంలో నైవేద్యం తయారుచేసి, దేవతకు సమర్పిస్తారు. ప్రజలంతా జాతర సమయంలో ప్రార్థనలకోసం వినోదం కోసం ఒకరితో ఒకరు కలుస్తారు.



## కృత్యం

మీ గ్రామం లేదా జిల్లాలో ఏదయినా జాతర వేడుక జరుగుతుందా మీ స్నేహితులతో చర్చించి, కింది పట్టికను పూరించండి.

| | |
|---|---|
| గ్రామం పేరు | |
| జాతర పేరు | |
| దేవత పేరు | |
| జాతర జరిగిన తేదీ | |
| జాతరను ఎలా జరుపుతారు? | |

## మన గ్రామం మన సంస్కృతి

ముత్యాలు తన మామయ్యను వారి గ్రామంనకు బండపల్లి అని పేరు రావడానికి గల కారణంను అడిగింది. వారి ఊరిలో పెద్ద రాయి ఉండటమే దానికి కారణమని చెప్పాడు. గ్రామ దేవత ప్రతి రోజు రాత్రి వేళ ఆ బండను సందర్శిస్తుందని ప్రజలు నమ్ముతారు. ఆ రాయిని పవిత్రమైనదిగా భావిస్తారు కాబట్టి, ఆ ఊరిని బండపల్లి అని పిలుస్తారు. ఆ రాయి వారి సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. ఆ వేడుక వారి సాంప్రదాయం. ముత్యాలు, తన మామయ్యతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను చూడటానికి బయలుదేరింది, మీరూ వారితో పాటుగా రండి.


https://amaravathiteacher.com

## Historical and tourism places in Andhra Pradesh

### Sri Satya Sai District - Lepakshi

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/ap-classes-new-textbooks



The Veerabhadra temple is located at Lepakshi in Sri Satya Sai district. The temple was built in 1530 by the brothers Virupannand and Veeranna who were Governors of the Vijayanagar Empire. The world famous "Nandi" idol is situated here. The Nandi is called Lepakshi Basavanna.



### YSR Kadapa District - Siddavatam Fort

Siddavatam Fort is located on the banks of the river Penna. The fort was constructed in 1303 AD in 30-acres of land. The two gateways stand for the architectural splendour. The fort is considered as a gateway to Dakshina Kasi.

### Tirupathi District- Chandragiri Fort



Chandragiri fort was built by the Yadavanayaks in the 11th century, under the control of the Vijayanagara rulers. Inside the fort there are the Raja Mahal and the Rani Mahal which are well maintained till date, for more than 300 years.



### Kurnool District- Rollapadu

Rollapadu Wild life Sanctuary is a bird sanctuary, It is a habitat for the great Indian bustard (Battameka pitta).

### Tirupathi District - Satish Dhavan space center of Indian Space Reasearch Organisation (I.S.R.O)




This rocket launching centre is located at Sriharikota near Pulicat lake. Artificial satellites are sent into space by using rockets from here.

Nelapattu Flamingo Bird Sanctuary is located at pulicat lake. Flamingo festival is held every year.


https://amaravathiteacher.com

## ఆంధ్రప్రదేశ్‌లోని చారిత్రక ప్రదేశాలు

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

### శ్రీ సత్యసాయి జిల్లా - లేపాక్షి



శ్రీ సత్యసాయి జిల్లాలోని లేపాక్షిలో వీరభద్రుని గుడి ఉన్నది. 1530 లో విజయనగరరాజ్య గవర్నర్లైన విరూపానంద మరియు వీరన్నలు ఈ గుడిని కట్టారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన "నంది" విగ్రహం ఇక్కడ ఉన్నది. ఈ నందిని లేపాక్షి బసవన్న అని పిలుస్తారు.



### వై.యస్.ఆర్ కడప జిల్లా - సిద్ధవటం కోట

సిద్ధవటం కోట పెన్నానది ఒడ్డున ఉన్నది. దీనిని క్రీ.శ. 1303 సంవత్సరంలో ముప్పై ఎకరాల భూమిలో కట్టారు. కోటకు ఉన్న రెండు ప్రధానద్వారాలు నిర్మాణపరంగా శోభాయమానంగా ఉన్నాయి. ఈ కోటను దక్షిణ కాశీకి ప్రధాన ద్వారంగా అక్కడి ప్రజలు భావిస్తారు.

### తిరుపతి జిల్లా - చంద్రగిరి కోట



చంద్రగిరి కోట యాదవనాయకుల చేత 11వ శతాబ్దంలో విజయనగర రాజ్య పాలకుల ఆధీనంలో కట్టబడినది. కోటలో రాజమహల్, రాణీ మహల్ చెక్కు చెదరకుండా 300 సంవత్సరాలుగా అలాగే ఉండటం గొప్ప విషయం.



### కర్నూలు జిల్లా - రోళ్ళపాడు

రోళ్ళపాడు శాంక్చ్యురీ అనేది పక్షి సంరక్షణా కేంద్రము. బట్టమేక పిట్టకు ఈ ప్రదేశము ఆవాసం.

### తిరుపతి జిల్లా - సతీష్ ధావన్ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (I.S.R.O)




ఈ రాకెట్ ప్రయోగ కేంద్రం పులికాట్ సరస్సు దగ్గరలో సూళ్లూరుపేటలో నిర్మించబడింది. కృత్రిమ ఉపగ్రహాలను రాకెట్ల ద్వారా ఇక్కడి నుండి అంతరిక్షంలోనికి పంపుతుంటారు.

